

# ఘనత కెక్కిన గ్రైండర్

ఎ. సువర్ణ

"ఏమిటోయ్ శ్రీమతీ చిక్కుడు గింజలు నానబోశావు, జిక్కుడు గింజల గారెలు చేస్తావా?...'' లొట్టలేసుకుంటూ భార్య నడిగాడు ఉమాపతి.

"నా బొంద చిక్కుడు గింజలేమిటి...? మొదట్లో సరోజినీదేవి కంటి ఆసుపత్రికెళ్ళి కళ్ళను పరీక్ష చేయించుకోండి... ఆ తరువాత చూసి చెప్పండి నేను నానబోసింది చిక్కుడు గింజలో మినపప్పో... అని వనజ అనేసరికి ఉమాపతి నాలుక కొరుక్కున్నాడు తన తప్పు తెలుసుకుని.

"బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడినా, కొత్తగూడెంలో టర్బయిన్ చెడిపోయినా ఆంధ్ర రాష్ట్రం అంతటా రెండు మూడు రోజులు కరెంటు ఉండదు... కరెంటు పోయి ఇవ్వాల్టికి రెండు రోజులైంది. గుమ్మడికాయ వడియాలు పెడదామని మినపప్పు నానబోసి రెండు రోజులైంది. బూడిద గుమ్మడికాయ తరిగి పెట్టి రెండు రోజులైంది. రెండు రోజుల కిందట నానబోసిన మినపప్పు ఊరి ఊరి చిక్కుడు గింజలంతైనయ్యి. తరిగి పెట్టిన బూడిద గుమ్మడికాయ ముక్కలలో నీళ్ళన్నీ ఇగిరిపోయి ఒరుగులైనయ్యి.

"ఇవ్వాళా కరెంటు రాకపోతే చిక్కుడు గింజలంతైన మినపప్పు పనస గింజలంత అవుతయ్యి...'' అని వనజ విసుక్కుంటూండగానే ఉమాపతి మేనల్లుడు సనత్ "మామయ్యా... మామయ్యా...'' అని పిల్చుకుంటూ వచ్చాడు.

"ఒరేయ్ సనత్, నీకు తెలీకపోయినా టీ.వి.లో వచ్చే మహాభారత్‌ని చూసైనా నేర్చుకోవద్దురా...? ఏమిట్రా ఆ పిలుపు మామయ్యా అని... 'మామాశ్రీ' అని మర్యాదగా పిలువలేవూ...'' కేక వేశాడు ఉమాపతి మేనల్లుడిని.

"సారీ మామయ్యా" అనబోయి 'మామాశ్రీ అత్తయ్య నిన్నటి నుంచీ నాతో చెప్పుకుని బాధపడుతున్నది. అత్తయ్య బాధ చూడలేక కరెంటు లేకుండా గ్రైండరు బ్యాటరీ మీద తిరిగే కిటుకు కనిపెట్టాను'' అన్న సనత్ మాటలకు ఉమాపతి మురిసిపోయాడు.

"ఆహాఁ... నా మేనల్లుడు ఇంజనీరింగ్ చదివిన సార్థకత ఫ్యూజ్ వేసిన నాడు తెలుసుకున్నాను. ఇప్పుడు బ్యాటరీతో గ్రైండరు చేత రుబ్బించడం చూసి ఇంకాస్త తెలుసుకుంటాను...'' అనుకున్నాడు గర్వంగా.

సాయంత్రానికి గ్రైండరుకు కారు బ్యాటరీని

## సంప్రదాయ వివాహాలలో స్త్రీ

మన పెద్దలు, సంప్రదాయ వివాహంలో వధువులకి చాలా ఉన్నత స్థానం కల్పించారు. అటువంటి వివాహాలలో స్త్రీలకి ప్రాధాన్యం, తగినంత స్వేచ్ఛ కూడా చాలా ఆలోచించి కల్పించినట్టు అనుకోవచ్చును. సగటు మనిషికి పెళ్ళిలో పౌరోహితుడు చదివే మంత్రాలకు అర్థం తెలీదు.

వివాహంలో వధువు ఏడు కోరికలను కోరుతుంది. అవి ఏవంటే :

1. మన భార్యాభర్తల సంసార జీవితంలో ఏవేని ఒడిదుడుకులు వచ్చినప్పుడు నేను సంయమనం పాటిస్తాను. నువ్వు కూడా చక్కగా సహకరించాలి.
2. ఏ మంచి కార్యలు చేయాలని తలపెట్టినా, నా అనుమతి లేకుండా చేయకూడదు. భార్య నీ అర్ధాంగి అని మరువకూడదు.
3. వ్రతాలు, పూజలు, నోములు, ధర్మాలు - ఇవి పూర్తిగా స్త్రీలకి సంబంధించినవి. వాటి విషయాల్లో నువ్వు జోక్యం చేసుకొనకూడదు.
4. నువ్వు పురుషార్థము చేత సంపాయించిన వస్తువులను నాకు ఇవ్వాలి.
5. పశువులు, ఏనుగులు, గుర్రాలు మొదలైన జంతువులు నా అనుమతి లేకుండా అమ్మడంగానీ, కొనడంగానీ చేయకూడదు.
6. నువ్వు నాకు ధన, కనకాది వస్తువులు ఇచ్చి, వాటిని మరలా తిరిగి నీవే ఇచ్చేయమన కూడదు.
7. నువ్వు అందుబాటులో లేనప్పుడు, శుభ కార్యాలకి, మా పుట్టింటి వారింటికి వెళ్ళినప్పుడు నువ్వు నన్ను అనుమానించ కూడదు. అలాగే అన్నదమ్ముళ్ళు, అక్క చెల్లెళ్ళ ఇళ్ళకి వెళ్ళినప్పుడు కూడా.

సప్తపది అయిన తరువాత ఈ కోరికలు వెల్లడిస్తుంది వధువు.

- గాదె లక్ష్మమ్మ

---

ఫిక్స్ చేసి గ్రైండర్‌ని పని చేయించాడు సనత్.

వనజ మినప్పప్పు గ్రైండర్‌లో వేసి ఆన్ చెయ్యగానే, గ్రైండర్ కరెంటుతో తిరిగినట్లుగా గిర్...ర్...ర్.... అని తిరిగింది.

'ఇది ఆఫ్...' అని స్విచ్ ఆఫ్ చెయ్యగానే ఆగిపోయింది.

"శెభాష్.. బాంజా..." మహాభారత్‌లో శకుని దుర్యోధనుని మెచ్చుకున్నట్లుగా ఉమాపతి మేనల్లుని మెచ్చుకున్నాడు.

"అత్తయ్యా ఇది మా క్లాస్‌మేట్ కారులోంచి తెచ్చి వేశాను. మామాశ్రీ మీరు కారు బ్యాటరీ తెచ్చి అమర్చండి. కరెంటు పోయినప్పుడల్లా భలేగా రుబ్బుతుంది" అని మేనమామకి అన్ని వివరంగా అర్థం అయ్యేట్టు చెప్పి వెళ్ళాడు సనత్.

ఉమాపతి తెలిసిన గారేజీ పెట్టుకున్న స్నేహితుని వద్ద నుంచి కారు బ్యాటరీ ఒకటి తెచ్చి గ్రైండర్‌కు అమర్చాడు. కరెంటు లేనప్పుడల్లా బ్యాటరీతో గ్రైండర్ చేత ఈ పని చేయిస్తున్నది.

కరెంటు లేని రోజున బ్యాటరీ సాయంతో గ్రైండరులో మినప్పప్పు వేసి రుబ్బుతున్నారు దంపతులు.

"గిర్...ర్...ట్రీ....ట్రీ.... అని వినోదమైన చప్పుళ్ళు వింటూ గ్రైండర్‌నే చూస్తున్న వనజ ఉన్నట్లుండి "అయ్యయ్యో...." అని కేక పెట్టింది.

హాలులో పేపరు చదువుకుంటున్న ఉమాపతి కంగారుగా పేపరు కింద పడేసి "ఏమిటేమిటం"టూ పరుగెత్తుకొచ్చాడు.

"ఏమిటే...?"

"అటు... అటు చూడండి" అంటూ గ్రైండరు వైపు చూపించింది.

రుబ్బుతున్న గ్రైండర్ ఒకచోట ఉండి రుబ్బకుండా అటూ ఇటూ జరుగుతున్నది గదంతా.

"అయ్యయ్యో ఇదేం చోద్యం అండీ! జరక్కుండా ఒకే చోట ఉండి రుబ్బేట్లు చెయ్యండీ... అంది వనజ బుగ్గలు నొక్కుకుంటూ...

"నాకేం తెలుసు... నేనా కరెంటుతో కాకుండా బ్యాటరీతో రుబ్బేట్లు చేసింది రేపు సన్‌తకు ఫోను చేసి చెప్తాను..." అని చెప్పాడు ఉమాపతి.


మర్నాడు ఉమాపతి సనత్‌కు ఫోన్ చేసి చెప్పేందుకు ముందరే ఆ అనర్థం జరిగిపోయింది.

మధ్యాహ్నం ఉమాపతి లంచ్‌కి వచ్చేప్పటికి వనజ పిచ్చిదానిలా జుట్టు పీక్కుంటున్నది.

ఉమాపతి కంగారుగా "ఏమిటి వనజా... ఏమైంది? ఎందుకిలా జుట్టు పీక్కుంటున్నావ్?" అని అడిగాడు.

"ఇవ్వాళెందుకో గారెలు తినాలనిపించింది. పొద్దునే మినప్పప్పు నానేశాను. మీరు భోజనానికి వచ్చేంతలోగా రుబ్బి గారెలు చేద్దామని గ్రైండర్‌లో వేశానో లేదో కరెంటు పోయింది. వుండనే ఉందిగా... బ్యాటరీ అది ఫిక్స్ చేసి మినప్పప్పు గ్రైండర్‌లో వేసి స్విచ్ ఆన్ చేసి దొడ్లోకి వెళ్ళి వచ్చే సరికి ఎప్పటిలా ఇల్లంతా తిరగడం మానేసి బుద్ధిగా ఒకేచోట ఉండి రుబ్బుతున్నది. సరే అది రుబ్బడం పూర్తయ్యేంతలోగా మిగిలిన వంట పూర్తి చేద్దామని వంటింట్లోకి వెళ్ళాను. పని ముమ్మరంలో గ్రైండర్ చప్పుడు మీద ధ్యాస లేకుండా వంటపనిలో మునిగిపోయాను.

(22వ పేజీ చూడండి)



# ఘనతకెక్కిన గ్రైండర్

(19వ పేజీ తరువాయి)

వంటంతా పూర్తి చేసి వచ్చి చూద్దును కదా రుబ్బుతున్న గ్రైండరు రుబ్బుతున్న చోట లేదు.

ఇల్లంతా వెతికాను. ఎక్కడా లేదు'' అన్నది భర్తతో వనజ కళ్ళలో నీళ్ళు పెట్టుకుని.

"అయ్యయ్యో... ఎంత పని జరిగింది... వాకిటి తలుపులు వెయ్యలేదా?''

"ఊహూం... వెయ్యలేదు. ఉన్నచోటే ఉండి రుబ్బుతున్నది కదా అని తలుపులు మూసి గడియపెట్టలేదు''.

"ఏడిసినట్లే ఉన్నది నిర్వాకం.'' అన్న ఉమాపతి చిలక్కొయ్యకు తగిలించిన చొక్కా మళ్ళీ వేసుకుని లూనా మీద బయలుదేరాడు గ్రైండరు వెదకడానికి.

వెదుకుతున్నాడు. వెదుకుతున్నాడు... లూనా మీద మెల్లిగా వెడుతూ కళ్ళల్లో వత్తులేసుకుని అతి జాగ్రత్తగా రోడ్డు మీద చూస్తున్నాడు ఉమాపతి. ఎవరినైనా గ్రైండర్ రుబ్బుతూ ఇంట్లోంచి వెళ్ళిపోయింది మీకు కనపడిందా అని అడిగితే తనని పిచ్చివాడనుకుని ఎర్రగడ్డ పిచ్చాసుపత్రికి తీసుకుపోతారన్న భయంతో ఎవరినీ అడగకుండానే సికింద్రాబాదు మెయిన్ వీధులన్నీ వెతికాడు ఉమాపతి. ఊహూ... గ్రైండరు కనబడలేదు.

టాంక్‌బండ్ మీదికొచ్చాడు. చెలియా కనరావా... అని బాలరాజు సినిమాలో నాగేశ్వరరావు వరలక్ష్మిని వెదుకుతూ పాడిన పాట గుర్తుకొచ్చి ఉమాపతి గ్రైండరా కనరావే... అని మనసులో పాడుకున్నాడు.

అలా పాడుకుంటూ టాంక్‌బండ్ అంతా చూసుకుంటూ రవీంద్రభారతి దాటాడు. మెహదీపట్నం విజయనగర్ కాలనీ అంతా గాలించినా ఏం లాభంలేకపోయింది.


విసుగెత్తిన ఉమాపతి పోలీసు రిపోర్టు ఇద్దామా అని ఆలోచిస్తే తన రిపోర్టు తీసుకోకపోగా పిచ్చాసుపత్రి నుంచి తప్పించుకొచ్చిన బాపతను కొని పిచ్చాసుపత్రికి అప్పగించే లోగా తనని లాకప్‌లో పెడతారన్న భయంవేసి, ఆ ఆలోచన నుంచి విరమించుకున్నాడు ఉమాపతి.

సాయంత్రం ఆరు గంటలకు లూనా టైర్లన్నీ అరిగిపోయేట్లు తిరిగొచ్చిన ఉమాపతి, ఇంటికి రాగానే భార్య గ్రైండర్ తిరిగి వచ్చిందన్న శుభవార్త చెప్తుందని ఎదురు చూసిన ఉమాపతి ఆశ నిరాశే అయింది.

సాయంత్రం ఎడిషన్‌గా వచ్చిన న్యూస్ పేపరు లోని వింత వార్త చూసిన ఉమాపతి షాకయ్యాడు. 'విచిత్రం సాయంత్రం నాలుగు గంటలప్పుడు చార్మినార్ చౌరస్తా మీద నుంచి ఓ గ్రైండర్ పిండి రుబ్బుకుంటూ చకచకా వెళ్ళిపోతున్నది. ఎదురుగుండా వచ్చే వాహనాల డ్రైవర్లు ఈ వింతను చూస్తూ యాక్సిడెంట్లు చెయ్యబోయారు. ఓ సైకిలుని గ్రైండరు ఢీకొనడం వల్ల సైకిలువాడు ఎగిరి గడ్డిలోకి పడడం వల్ల ప్రమాదం నుంచి తప్పించుకున్నా సైకిలు తప్పించుకోలేకపోయింది. సైకిలు మీదుగా గ్రైండరు పోవడం వల్ల సైకిలు పచ్చడయింది' అన్న వార్తతో పాటు గ్రైండరు ఫొటో, పచ్చడి చేసిన సైకిలు ఫోటో చూసిన ఉమాపతి అది తమ గ్రైండరేనని గుర్తు పట్టాడు.

'ఇప్పుడది నా గ్రైండర్‌నని చెప్పానంటే, గ్రైండరు వల్ల నష్టపడిన వాళ్ళందరూ నన్ను నష్టపరిహారం ఇమ్మని నా పీకల మీద కూర్చుంటారు'' అనుకున్న ఉమాపతి కిక్కురుమనకుండా ఉండిపోయాడు. రాత్రంతా ఉమాపతికి కలత నిద్రే అయ్యింది.

తెల్లారగానే ఉమాపతికి గ్రైండర్ తనింటికి వచ్చేసిందేమో... అన్న ఆలోచన రాగానే భయపడుతూ దొడ్లోకి వచ్చి, జామ, మామిడి చెట్ల మధ్య దాక్కుంధేమోనని భయం భయంగానే వెతికాడు. ఎక్కడా గ్రైండర్ కనిపించకపోయే సరికి "అమ్మయ్య ఎక్కడా లేదు. పీడ మళ్ళీ వచ్చి నన్ను ఏ ఇక్కట్లలో ముంచుతుందోనని భయపడ్డాడు. నా అదృష్టం బాగుండి మా ఇంట్లోకి రాలేదు'' అని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు ఉమాపతి.




## ఆరోగ్య చిట్కాలు

**మలేరియా:** ఒక గిన్నెలో గ్లాసు నీటిని, పది నిమ్మ ఆకులు, పది తులసి ఆకులు, ఐదు గ్రాముల ధనియాల పొడి, ఐదు గ్రాముల శొంఠిపొడి వేసి స్టౌ మీద పెట్టి పావు వంతు అయ్యేవరకూ మరగబెట్టాలి. నీరు గోరు వెచ్చగా అయిన తరువాత వడకట్టి తాగాలి. ఇలా రోజుకి నాలుగుసార్లు చేసినట్లయితే రెండు మూడు రోజుల్లో మలేరియా వ్యాధి నుంచి విముక్తి లభిస్తుంది. ఈ సమయంలో అన్నం తినకుండా పాలు, పళ్ళు మాత్రమే తీసుకోవాలి. ఆయా శారీరక లక్షణాలను బట్టి ఫలితాలు కన్పిస్తాయి.

**ఎసిడిటీ:** 20 గ్రాముల ఉసిరికాయల రసం లేదా ఆరు గ్రాముల ఉసిరి పొడిలో తేనె కలుపుని భోజనానికి గంట ముందు తింటే ఫలితం ఉంటుంది.

**ఆకలి వేయకపోవటం:** అల్లాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి వెనిగర్‌లో వేసి ఉంచాలి. రెండు ముక్కలను ఉప్పుతో పాటు రోజుకి మూడు సార్లు తింటే ఆకలి వేయకపోవడం అంటూ ఉండదు.

# ఆడవాళ్లూ మీకు జోహార్లు

కాకాని కమల

## త్యాగమయి అమ్మ...

**భా**ర్య చనిపోతే యాభై ఏళ్ళు దాటుతున్న ఆ భర్తగారు మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడు. అదేమంటే చెయ్యి కాల్చుకోలేక, ఇంట్లో దీపం వెలిగించే ఆడదిక్కు లేక అంటాడు. మొదటి భార్య సంతానాన్ని గాలికి వదిలేసి సుబ్బరంగా రెండో పెళ్ళాంతో నిత్య పెళ్ళి కొడుకు అవుతాడు. కాని స్త్రీ అలా కాదు. భర్త పోయినా పిల్లలకోసం జీవితాన్ని పణంగా పెడుతుంది. వారి నెత్తి మీద గొడుగు లేదు అని ఇంకో గొడుగుని చప్పున కొనుక్కోదు. ముందు పిల్లల గురించి ఆలోచిస్తుంది. అంతేకాదు, తను తినే ముద్ద కూడా మిగిల్చి పిల్లలకు పెడుతుంది. ఏ త్యాగం చెయ్యటానికైనా ముందు స్త్రీనే చెప్పాలి. అందుకు అమ్మగా స్త్రీ త్యాగం తరువాతే భగవంతుడైనా

1.6.2003న తార్నాకలోని (హైద్రాబాద్) మైలారం గడ్డ డివిజన్ భవాని నగర్‌లో జరిగిన ఓ ఘోర అగ్నిప్రమాదంలో బతికి బట్ట గట్టిన ఓ తల్లీ బిడ్డల సాహసగాథ ఇది. గంటన్నర పైగా నిర్విఘ్నంగా జరిగిన అగ్నిప్రమాదంలో లక్షల ఆస్తి కాలి బూడిదవగా ఆ ప్రమాదంలో చిక్కుకున్న తల్లీ బిడ్డలు మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. రెండో అంతస్తులో నివసించే రాము (35) భార్యా బిడ్డలతో ఉంటున్నాడు. మొదటి అంతస్తులో ఫర్నిచర్ కార్యాలయం ఉంటుంది. అది షార్ట్ సర్క్యూట్ వల్ల ఫర్నిచర్ అంటుకుని పెద్దయెత్తున మంటలు వ్యాపించగా వాటిని చూసి రెండో అంతస్తులో ఉన్న రాము భార్య పావని (26) తన ఇద్దరు కుమార్తెలు మేఘన (2), తేజస్విని (5)లను పై నుండి కిందికి జారవిడిచింది. ఆ ఇద్దరు బిడ్డలను కింద ఉన్న జనం పట్టుకుని రక్షించారు. ఆ తరువాత ఆమె కూడా దూకేసింది. అయితే ఆమె నడుము విరిగింది. పిల్లలకి మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి. ఒక్కసారిగా చుట్టు ముట్టిన అగ్ని జ్వాలల మధ్య కూడా పావని మాతృ హృదయం బిడ్డల విషయంలో లిప్తపాటులో ఉపాయం



చేసుకుని వారి రక్షణ చేయటం గురించి అందరూ ప్రశంసించారు. తల్లి మనసు ఏమిటో వాళ్ళకి ప్రస్ఫుటం అయ్యింది. సర్వం మరిచి భయంతో తమకి తమ రక్షణ చేసుకుందామని పరుగులు పెట్టే వారి సంఖ్య ఎక్కువ. కాని బిడ్డల క్షేమం గురించి ఆలోచించిన మాతృహృదయం నిజంగా స్త్రీకే చెల్లింది. అందుకని ఈసారి ఓ మాతృదేవతా నీకు జోహార్లు అందాం. ❁

పేపరు కుర్రాడు రోజులా న్యూస్ పేపరు లోపలకు విసరకుండా పేపరు చేతపట్టుకుని "సార్... సార్..." అని కేకలు పెట్టాడు.

"ఏమిటోయ్... ఇవ్వాళ విచిత్రంగా ఉందే... రోజూ అంత దూరం నుంచే పేపరు లోపలకు విసిరిగొట్టి వెడతావు... ఇవ్వాళ..."

"అవును సార్! ఇవ్వాళ పేపర్‌లో బహు విచిత్రమైన వార్త వచ్చింది. పిండి రుబ్బుకునే గ్రైండర్ రోడ్ల మీద పరుగులు తీస్తూ వెడుతున్నదిట... చాలా చిత్రంగా లేదూ... మీరూ తొందరగా చదవండి సార్..." అని పేపరు కుర్రాడు ఆ రోజు వార్తాపత్రిక ఉమాపతి చేతుల్లో పెట్టి సైకిలు మీద తుర్రుమన్నాడు.

పేపరు కుర్రాడు చెప్పింది విన్న ఉమాపతికి కడుపులో దేవినట్లయింది.

"అయ్యో... అయ్యో... ఈ శనేశ్వరం ఎవరినైనా చంపిందో ఏమిటో..." అనుకుంటూనే పేపరు మొదటి పేజీలోనే 'గ్రైండరు చేసిన ఘనకార్యం' అన్న వార్త చదివి ఆశ్చర్యపోయాడు ఉమాపతి. తరువాత విషయం చదివాడు.

'దొంగతనంగా మాదక ద్రవ్యాలను చేరవేస్తున్న ముఠాను పట్టిచ్చిన ఘనత గ్రైండరుదే... నిన్న మధ్యాహ్నం నుంచీ బ్యాటరీతో జంట నగరాల రోడ్ల మీద వీరవిహారం చేస్తున్న గ్రైండరు ఫలక్‌నుమాను దాటుతూ వెడుతున్న ఓ వ్యాన్‌ని ఢీకొనడం వల్ల వ్యాన్ ఆగిపోయింది. ఆ వ్యాన్‌ని ఛేజ్ చేసుకుంటూ వస్తున్న పోలీసు వ్యాన్ వెంటనే వ్యాన్‌ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. డ్రైవర్‌ని అరెస్టు చేసి లాకప్‌లో పెట్టారు.

వ్యాన్‌లో మాదకద్రవ్యాలతో పాటు బంగారం బిస్కెట్లు, విదేశీ సారా దొంగతనంగా రవాణా చేస్తున్నారు. ఆ విషయం పోలీసులు పసిగట్టి వాన్‌ని సికింద్రాబాదు పొలిమేరల నుంచీ తరుముకొస్తుంటే హైద్రాబాదు పొలిమేరలోనే గ్రైండరు పుణ్యమా అని పట్టుకోగలిగారు పోలీసులు.

పోలీసులు వ్యాన్‌లో పట్టుకున్న సరుకు విలువ పది కోట్ల రూపాయల వరకూ ఉండొచ్చునంటున్నారు. సో, గ్రైండర్ ఓనర్‌కు పది వేల రూపాయలు బహుమానం ప్రకటించారు.

గ్రైండర్ సొంతదారుడు వచ్చి ఈ బహుమతిని స్వీకరించవలసినదిగా పోలీసు డిపార్టుమెంటు కోరుతున్నది' అని చదివిన ఉమాపతి ఇది కలా? నిజమా అని ఆశ్చర్య పోతున్నాడు. కానీ, "ఆ గ్రైండర్ నాదే...నని మరెవరైనా వస్తే కాదు కాదు... ఆ గ్రైండర్ నాదే... గ్రైండర్ నాదే..." అని కేకలు పెడుతున్న భర్త దగ్గరకు వనజ వచ్చి "ఏమిటండీ.. గ్రైండర్ నాదే... నాదే... అని కేకలు పెడుతున్నారు" అని ఉమాపతిని తట్టి లేపింది. నిద్ర మెలకువ వచ్చి "అయితే అదంతా కలన్న మాట..." అని, దేన్ని కల అని అంటున్నారని ప్రశ్నార్థకంగా భర్తని చూసింది వనజ.

*